


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 22 జూన్ 2025 పేజీలు : 04


# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- యోగాను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగంగా మార్చుకోవాలి
- యోగా సాధనలతో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించుకుందాం
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



యోగాలో పాల్గొన్న నాయకులు

**హిందూపురం టౌన్ జూన్ 21 ప్రభాతవార్త**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరూ యోగాన్ని దినచర్యలో భాగంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ చేతన్ పిలుపునిచ్చారు. యోగ డే సందర్భంగా శనివారం హిందూపురం పట్టణం లోని మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల మైదానంలో జిల్లాస్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందూపురం ఎం జి ఎం మైదానంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్పీ రత్న, జేసి అభిషేక్ కుమార్ లతో పాటు, ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏలు సురేంద్ర, వీరయ్య, టిడిపి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువుల సూచనల మేరకు హాజరైన పలువురు ప్రముఖులతో పాటు ప్రజలందరూ యోగాసనాలు వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మనం జరుపుకుంటున్నాం. ఇది మన దేశానికే కాక ప్రపంచానికే గర్వకారణం. యోగా అనేది మన భారతీయ సంస్కృతికి ప్రతీక మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి మార్గదర్శి అని చెప్పవచ్చునన్నారు. ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరిచే శరీరశుద్ధి, మనస్సు నియంత్రణ, ఆత్మ సాధన అనేవి యోగా సాధనలో ఉన్నాయన్నారు. ఇలాంటి మహత్తరమైన యోగా కార్యక్రమానికి ఈరోజు పెద్ద సంఖ్యలో హాజరైన వారందరినీ అభినందిస్తున్నాను. మీరు చూపిన ఆసక్తి యువతలో చైతన్యం, ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు మార్గం చూపుతుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. మీ ఇంట్లోనే ఒక అరగంట యోగ సాధన చేస్తే ఆరోగ్యమే కాక మానాసిక ఉల్లాసానికి దోహదపడుతుందని, ఈ యోగా

మిగతా 2లో...

# యోగాను జీవన విధానంగా మార్చుకోవాలి

- భారత సంస్కృతిని, పరంపరను తెలియచేసే యోగాసనాలను అందరూ ప్రతిరోజు అభ్యాసం చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



యోగాలో పాల్గొన్న అధికారులు, ప్రముఖులు, ప్రజలు


**అనంతపురం కలెక్టరేట్, జూన్ 21 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్‌లో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్‌పి పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, తదితరులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిటిసి గ్రౌండ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో తమతో పాటు ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, వివిధ రంగాలకు చెందిన 5,037 మంది పాల్గొనడం జరిగిందన్నారు. చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగాసనాలు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా 6,040 వెన్యూల్లో జిల్లాలో మొత్తం దాదాపు 10 లక్షల 87 వేల మందిని కూడా ట్రైనర్లు ట్రైనింగ్ చేయడం జరిగిందని, నెల రోజులపాటు నిర్వహించిన యోగా మాసంలో పాల్గొని సహకారం అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ యంత్రాంగం, పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు చాలా చక్కగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. యోగా రిజిస్ట్రేషన్ నమోదులో అనంతపురం జిల్లా రాష్ట్రంలో టాప్ 6లో వుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరికి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో 5 వేల మందికి పైగా యోగా చేయడం సంతోషకరంగా వుందన్నారు. జిల్లా ఎస్‌పి పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. అనంతరం యోగాంధ్ర కాంపిటీషన్స్ 2025లో అనంతపురం జిల్లా నుండి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్న వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి, జెడ్‌పి చైర్‌పర్సన్,

మిగతా 2లో...

# నీ తాటాకు చప్పుళ్ళకు ఎవరు భయపడరు..!!

- నామినేషన్లు వేయకుండా ఎలా అడ్డుకుంటావో చూస్తాం
- మా పార్టీ బలమేంటో నీకు బాగా తెలుసు
- వైవిఆర్ ఉన్నంతవరకు నీ ఆటలు సాగవు
- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ ధ్వజం



మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు, జూన్ 21 ప్రభాతవార్త**

నీ బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై వైసిపి మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. రెండు రోజుల క్రితం నియోజకవర్గం పరిధిలోని గుత్తిలో జరిగిన టిడిపి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జయరాం వైసిపి నాయకులు, కార్యకర్తలపై చేసిన వ్యాఖ్యలపై వైవిఆర్ ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విడుదల చేసిన ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆయన ఏమన్నారో ఆయన మాటల్లోనే..వైసిపిని భయపెట్టాలని చూస్తే భయపడడానికి ఎవరు సిద్ధంగా లేరు, వైసిపి నాయకులు నామినేషన్ వేయకుండా ఎలా అడ్డుకుంటావో చూస్తాం, నీ చరిత్ర గురించి నాకు పూర్తి స్థాయిలో తెలుసు, ఎన్నికల్లో మీ నాయకులు పోటీకి సిద్ధంగా వున్నారో లేదో చూసుకో, మా పార్టీ బలమేంటో నీకు బాగా తెలుసు, నువ్వు మాకు లెక్క కూడా కాదు, నా 65 ఏళ్ల జీవితంలో దౌర్జన్యాలు, రౌడీయిజాలు చాలా చూశాం, నీ చరిత్ర మొత్తం నాకు తెలుసు, నీ ప్రవర్తన చూసి మీ పార్టీ నాయకులే విసిగిపోతున్నారు. రాజ్యాంగాన్ని సృష్టిస్తామని మాట్లాడుతున్నావ్ ప్రజాస్వామ్యంలో అంబేద్కర్

మిగతా 2లో...

# విశాఖ సాగరతీరంలో యోగ కార్యక్రమంలో అనంత నేతలు



యోగా కార్యక్రమంలో పాల్గొన్న అనంత నేతలు

వివరాలు 2లో...

# హంద్రీనీవా కాలువ గట్టు ధ్వంసం

- రెచ్చిపోయిన మట్టి మాఫియా
- లే ఔట్ కోసం అక్రమంగా మట్టి తరలింపు





**హిందూపురం జూన్ 21 ప్రభాతవార్త**

అక్రమార్జనకు అలవాటు పడిన మట్టి మాఫియా తాజాగా హంద్రీ నీవా కాలువ గట్టునే ద్వంసం చేస్తూ ప్రైవేట్ లే ఔట్ వెంచర్ కోసం మట్టిని తరలిస్తుండడం సంచలనం కలిగిస్తోంది. హిందూపురం మండలంలోని బేవినహళ్లి నక్కలపల్లి ప్రాంతంలో ఉన్న హంద్రీనీవా కాలువ గట్టు మట్టిని రెండు రోజులుగా రెండు జెసిబిలు పెట్టి తోడుతున్నారు. నిరవధికంగా ఐదు టిప్పర్లతో కిరికెర పంచాయతీ పరిధిలోని ఓ లే ఔట్ కోసం తరలిస్తున్నట్లు తెలిసింది. సంబంధిత అధికారులు విషయం తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ఎక్కడైనా మట్టిని తరలించాలంటే సంబంధిత అధికారులకు రాయల్టీ చెల్లించి నిర్ణయించిన మేరకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. హంద్రీనీవా కాలువ గట్టు కు రక్షణగా ఉన్న మట్టిని కూడా దుర్మార్గంగా కాజేస్తుండడంతో భవిష్యత్తు లో గట్టుకు భద్రత కోల్పోతోంది. ఎవరి అండదండలు లేకుండా స్వార్థపరులు దర్జాగా మట్టిని తరలించడం సాధ్యం కాదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలు ప్రజలను వెంటాడుతున్నాయి

- అందుకే తల్లికి వందనం పథకానికి చాలామంది అర్హత పొందలేదు
- సమస్య పరిష్కారం కోసం సోమవారం 6 మండలాల్లోనూ గ్రీవెన్స్‌లు ఏర్పాటు చేయాలి
- తహసీల్దార్ల సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలు
- ప్రభుత్వం సబ్ డివిజన్ చేసేలా చర్యలు తీసుకుందన్న ఎమ్మెల్యే సునీత



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో**

గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలు ప్రజలను వెంటాడుతున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తల్లికి వందనం పథకానికి చాలామంది అర్హత కోల్పోవడం వెనుక గత ప్రభుత్వ తప్పిదాలు ఉన్నాయని ఆమె అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ తహసిల్దార్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ భూముల సబ్ డివిజన్‌కు సంబంధించిన సమస్యలు గురించి చర్చించారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో హడావిడిగా జరిపిన భూముల రీసర్వే లో ప్రతి గ్రామంలోనూ రైతుకు వాస్తవంగా ఉన్న పొలానికి.. ఆన్ లైన్‌లో చూపుతున్న పొలానికి తేడా ఉందన్నారు. జాయింట్ ఎల్.పి.ఎం లు

మిగతా 2లో...




## యోగ దిన చర్యలో భాగంగా చేయడం వల్ల ఆరోగ్యం కన్వీనర్ శ్రీరాములు



యోగా చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జూన్ 21 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం మన కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసన సభ్యులు అమిలి నేని సురేంద్రబాబు సూచనల మేరకు బ్రహ్మసముద్రం మండలం కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆదేశాలతో సంతే కొండాపురం సర్పంచ్ వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో సంతే కొండాపురం గ్రామంలో యోగా దినోత్సవం లో భాగంగా మన గ్రామ ప్రభుత్వ స్కూల్ నందు యోగాను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మన గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు జడ్పిటిసి సభ్యులు ప్రభావతమ్మ తో కలిసి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం గురించి మాట్లాడుతూ ప్రధాని గారికి మన సీఎం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటూ గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ వారి దినచర్యలో యోగ ఒక భాగంగా పెట్టుకునే ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గంట యోగా చేసుకుని ఆరోగ్యంగా జీవించాలని సూచించారు మండల కేంద్రంలోని తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయం లో అధికారులు యోగ కార్యక్రమంలో తోటి అధికారులతో కలిసి యోగా నిర్వహించారు మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాలు పాఠశాలలో యోగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## పార్టీ సంస్థాగత ఎన్నికల కు తరలిరండి కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం జూన్ 21 ప్రభాతవార్త



మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు సూచన మేరకు ఆదివారం ఉదయం 9:00 గంటలకు ప్రజావేదికలో దేవినేని ధర్మతేజ ఆద్యర్వం లో గ్రామ కమిటీలు, బూత్ కమిటీల, యూనిట్, అనుబంద కమిటీల ఎన్నిక జరుగుతుందని. కావున బ్రహ్మసముద్రం మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, స్టోర్ డీలర్లు, తెలుగుయువత నాయకులు, యానిమీటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ అనుబంద కమిటీల నాయకులు, కార్యకర్తలు తప్పక ఎన్నికలలో పాల్గొనాలని పత్రికా ముఖంగా తెలియజేసిన పాలబండ్ల శ్రీరాములు

## పాలిటెక్నిక్ కళాశాలలో జూన్ 24న జాబ్ మేళా

కళ్యాణదుర్గం, జూన్ 21 ప్రభాతవార్త :



జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి ప్రతాపరెడ్డి

కళ్యాణదుర్గం మండల పరిధిలోని బోరంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 24వ తేదీ మంగళ వారం జాబ్ మేళా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి వెంకట ప్రతాపరెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపల్ మస్తాన్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థతోపాటు డిఆర్డిఏ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రోత్సాహం తో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి నుండి డిప్లమోస్థాయి విద్యార్థులు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు 9010965230 సెల్ నెంబర్ కు సంప్రదించాలని పేర్కొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 21, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ వి. జిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగ మాస్టర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు , కాలేజీ సిబ్బందితో యోగాసనాలు చేయించారు. ఆయన మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శారీరక మరియు మానసిక ప్రశాంతను పొందవచ్చుని యోగ ప్రాధాన్యతను తెలియజేశారు . అనంతరం ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం కళాశాల ప్రిన్సిపల్ హర్షలత ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో వారు మానవహారంగా ఏర్పడి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గూర్చి ప్లకార్డులు చేత పట్టుకుని అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హర్షలత , ఎన్ ఎస్ ఎస్ అధికారులు శ్రీధర్, రవిశంకర్ పిడి, జయప్ప, అధ్యాపకులు శేషయ్య, సూర్య నాగిరెడ్డి ,షాకత్ అలీ, జోష్న కవిత ,మోనిక ,శశికిరణ్, లైబ్రేరియన్ మహేంద్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథ బాలలకు ఆర్థిక సహాయం అందించిన మానవతావాది రవిశంకర్



అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తున్న విద్యుత్ శాఖ అధికారి రవిశంకర్

కళ్యాణదుర్గం, జూన్ 21 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గం పట్టణంలో బోయ వీధిలో నివాసముంటున్న వాల్మీకి బాలు మూడు రోజుల క్రితం గుండెపోటుతో విమ్రరించారు. అనారోగ్యంతో తల్లి రెండేళ్ల క్రితం మరణించడంతో వారికున్న ముగ్గురు పిల్లల సంతానం అనాథలుగా మారారు. ఈ హృదయ విదారక సంఘటనను పత్రికల ద్వారా తెలుసుకున్న అనంతపురం పట్టణానికి చెందిన విద్యుత్ శాఖలో ఈఈ గా పనిచేస్తున్న వి ఎం రవిశంకర్ శనివారం కళ్యాణదుర్గం వచ్చి, అనాథ బాలలకు తనవంతుగా 10000 రూపాయలను అందించారు. బాలుర బంధువులకు పిల్లల అవసరాలకు ఈ డబ్బును వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బిక్కి రామలక్ష్మి గోవిందప్ప, సంఘం జిల్లా అధ్యక్షులు లింగప్రసాద్, వార్డు నాయకులు వెంకటేష్, రమేష్, నరేష్, బసవరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రభుత్వ అధికారులు

బెలుగుప్ప, జూన్ 21 ప్రభాతవార్త



యోగాసనాలు చేస్తున్న మహిళలు

బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీ ఎరిస్వామి దేవాలయం ఆవరణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం రోజు మండల ప్రత్యేక అధికారి విశ్వనాథ్‌రెడ్డి, మండల తహశీల్దారు అనిల్‌కుమార్, మండల పరిషత్ అధికారి లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, వచ్చిన ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ.. యోగా చేయడం వల్ల శారీరకంగా, సామర్థ్యంతో మనస్సు ప్రశాంతంగా, ఆనందంగా ఉంటారని, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా చేయడం వల్ల ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, మహిళలు యోగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మురళీకృష్ణ, ఏపిఎం సురేఖ, డిప్యూటీ తహశీల్దారు మధుసూధన్‌రావు, రీ సర్వే తహశీల్దారు గురుబ్రహ్మ, ప్రభుత్వ అధికారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తగ్గపర్తి, నక్కలపల్లి గ్రామాల్లో సైతం సర్పంచులు, పంచాయితీ కార్యదర్శిల ద్వారా పాఠశాలల్లో పిల్లలతో, పెద్దలతో చేయించారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు



క్షతగాత్రులు చికిత్స పొందుతున్న దృశ్యం

గుత్తి, జూన్ 21 ప్రభాతవార్త

పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. గుంతకల్లు మండలం వైటిచెరువు గ్రామానికి చెందిన రాముడు, సునీతలు ద్విచక్రవాహనంపై గుత్తికి వస్తుండగా వెనుక నుండి లారీ ఢీకొంది. ఈ సంఘటనలో గాయపడిన దంపతులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరిస్తాం... తహసిల్దార్

డి.హీరెహాళ్, జూన్ 21, (ప్రభాతవార్త)



విలేఖరులతో మాట్లాడుతున్న తహసిల్దార్ శ్రీనివాసులు

పాలనాపరంగా తలెత్తే సాంకేతికపరమైన సమస్యలను సకాలంలో పరిష్కరించి లబ్ధిదారులకు న్యాయం చేకూరుస్తామని తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం డి. హిరెహాళ్ మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో ఆయన 11 అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా సాంకేతిక పరంగా ఏర్పడే సమస్యలను పరిష్కరించి లబ్ధి చేకూరుస్తామని ఆయన చెప్పారు. పలువురు లబ్ధిదారులు తల్లికి వందనం పథకం డబ్బులు మంజూరు కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకు సాంకేతికపరమైన సమస్యలు చోటు చేసుకున్నాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ పలువురు లబ్ధిదారుల ఆధార్ నెంబర్ అనుసంధానం తదితర సమస్యల వల్ల తల్లికి వందనం పథకం డబ్బు మంజూరు కాలేదన్నారు. లబ్ధిదారులకు జరిగిన తప్పిదాలను సరిదిద్ది అర్హులకు తల్లికి వందనం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని, పలువురు లబ్ధిదారులు పలు ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఆధార్ నెంబర్ వారికి అనుకూలంగా అనుసంధానం చేసుకోవడం వల్ల తప్పిదాలు చోటుచేసుకున్నాయని ఆయన చెప్పారు. ఈ సమస్యలతో తమ వద్దకు వచ్చిన వారి డేటాను పరిశీలించి సరిదిద్ది భూమి లేకపోయినా, వారి పేరున భూమి ఉన్నట్టు చూపుతున్న సాంకేతికపరమైన తప్పిదాలను తక్షణం మార్పు చేసి అర్హులైన లబ్ధిదారులకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడతామని ఆయన వివరించారు.

## విశాఖ సాగరతీరంలో యోగ కార్యక్రమంలో అనంత నేతలు

అనంతపురం, జూన్ 20, (ప్రభాతవార్త బ్యూరో)



యోగాసనాలు వేస్తున్న అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ

విశాఖపట్నం సాగరతీరంలో శనివారం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం మహా ప్రదర్శనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , గవర్నర్ అబ్దుల్ నజీర్ ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఐటీ మంత్రి నారా లోకేష్ తదితర మంత్రులు , ఎంపీలు , ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర మంత్రి సవిత, ఆర్టీసీ రీజియల్ చైర్మన్ పూల నాగరాజు, తదితర నాయకులు ఎక్కువ ఉంది అనంతపురం జిల్లా నుంచి పాల్గొనడం విశేషం. యోగా అనేది జీవనశైలి. ఆరోగ్యంగా, చురుకుగా, ఆనందంగా జీవించాలంటే యోగా అవసరం. ప్రతి యువతీ యువకుడు రోజుకు ఒక గంట యోగా చేయాలని కోరుతున్నా. ఇది స్వరాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషిస్తుందని అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ వెల్లడించారు..

## నీ తాటాకు చప్పుళ్ళకు ఎవరు భయపడరు..!!

**మొదటిపేజి తరువాయి...** రాజ్యాంగం మాత్రమే అమలవుతుంది, అది తెలుసుకుని మాట్లాడు ఈవిఎంలు మాయ, మోసపూరిత హామీల వల్ల గెలిచి బయటపడ్డావు. దమ్ముంటే ఇప్పుడు రాజీనామా చేసి నా నామినేషన్‌ను అడ్డుకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటా, సవాల్‌ను స్వీకరించే సత్తా వుందా, మీ అధిష్టానం దృష్టిలో నీపై ఎప్పుడో రెడ్ మార్కు పడింది, ఎమ్మెల్యే పదవిని కూడా కోల్పోయే ప్రమాదంలో వున్నావు. వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి నీకు ప్రాణం పోస్తే వెన్నుపోటు పొడిచావు, వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబును మించిపోయావు, కార్యకర్తల జోలికొస్తే చూస్తూ ఊరుకోం, వారిని ఎలా కాపాడుకోవాలో నాకు బాగా తెలుసు, ఒక బాధ్యత గల పదవిలో వున్నప్పుడు అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడాల్సిన నువ్వు ఇలా రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం, మా కార్యకర్తలను, నాయకులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ అన్నారు.

## యోగాతో ఆరోగ్య ఆంధ్ర ని నిర్మిద్దాం... ప్రత్యేకాధికారి

డి.హిరెహాళ్, జూన్ 21 ప్రభాతవార్త



యోగాంధ్ర కార్యక్రమంలో యోగా నిర్వహిస్తున్న దృశ్యం



యోగా అనంతరం మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

యోగాతో ఆరోగ్య వంతమైన ఆంధ్రాను నిర్మిద్దామని అందుకు ప్రతి ఒక్కరు యోగా దినచర్యగా పాటించాలని ప్రత్యేక అధికారి జహీర్ అస్లాం పిలుపు నిచ్చారు. శనివారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని ఆయన ఎంపీడీవో దాసు నాయక్ ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకుడు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు సహకారంతో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ నేడు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహభరితంగా అందరం ఒకచోట చేరి యోగ చేయడం వల్ల కలయికతో పాటు అందరి మధ్య స్నేహపూరితమైన వాతావరణం ఏర్పడిందని ఈ యోగాకార్యక్రమం మనదినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని ఆయన సూచించారు. యోగా దైనందన జీవితంలో ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని యోగాతో ప్రశాంతత, మనశ్శాంతి అన్నిటికీ మించి ఆరోగ్యవంతంగా జీవనం సాగించేందుకు ఉపయోగపడుతుందని ఇది ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకొని తమ తోటి వారితో యోగా చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా జీవించాలంటే యోగ మానవుడికి ఎంతో ఉపయోగకరమని ప్రతిరోజు ఉదయం కొంత సమయం యోగాకు కేటాయించాలని ఇది అందరూ అలవర్చుకోవాలని అప్పుడే మనం ఆరోగ్యవంతమైన ఆంధ్రాను నిర్మించడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ యోగా కార్యక్రమం మండల పరిధిలోని మురడి గ్రామంలో ఎంపీటీసీ గంగాధర, సర్పంచ్ గంగప్ప, సోమలాపురంలో ఎంపీటీసీ మొండి మల్లికార్జున, మల్లాపురం గుడిలో సర్పంచ్ రుద్రేశ్ ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలతో కలిసి యోగాంధ్ర నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది ఇతర శాఖల అధికారులు, సిబ్బంది అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో సర్పంచు లక్ష్మి, యునాని వైద్యులు షాదీదున్నిసా, ఆరోగ్య కార్యకర్తలు, అంగనవాడి కార్యకర్తలు, తెదేపా సీనియర్ నాయకులు మాజీ మండల కన్వీనర్ మా కాశి వెంకటేశులు, శ్రీరాములు, బీరగొండ తిప్పేస్వామి, దేవా, నీలప్ప, కనిగిరి వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

లేపాక్షి, జూన్ 21 ప్రభాతవార్త



యోగాసనాలు చేస్తున్న దృశ్యం



ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. యోగానంద స్టేట్ కోఆర్డినేటర్ సూర్యప్రకాష్ నేతృత్వంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా గురువు శ్రీనివాస్‌రెడ్డి యోగ అభ్యాసన ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగాతో శారీరక రుగ్మతలు దూరం అవుతాయని మనసు ప్రశాంతంగా, ఆరోగ్యంగా వుండాలంటే యోగాసనాలు వేయాలన్నారు. ప్రతీరోజు యోగా చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఓ నరసింహమూర్తి, ఎంఇఓ నాగరాజు, నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు, పురావస్తు సిఐ యోగేష్, విద్యుత్ శాఖ ఏఇ వెంకటేశ్వర్లు, జిల్లా ఆయుష్ అధికారి యుగలక్ష్మి, డాక్టర్ సాహితీ, డాక్టర్ వెంకటచిరంజీవి, పురావస్తుశాఖ రాము, విద్యార్థులు, గ్రామస్తులతో పాటు అధిక సంఖ్యలో సాధకులు పాల్గొన్నారు.

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం



మొక్కలు నాటుతున్న కలెక్టర్ ఎస్పీ నాయకులు

**మొదటిపేజి తరువాయి...** కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు యోగా పై అవగాహన పెంచేందుకు గత మే నెల 21 నుండి ఈ రోజు జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాలను ఘనంగా నిర్వహించిందన్నారు. ధర్మవరం, కదిరి, పెనుగొండ, లేపాక్షిలలో థీమ్ బేస్డ్ యోగా కార్యక్రమాలతో పాటు ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖతో కలిసి, జిల్లా స్థాయి నుండి గ్రామీణ ప్రాంతాల వరకు యోగా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. మనం అందరం ప్రతి రోజు యోగా సాధన చేసి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించుకుందామన్నారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి యోగా విశిష్టత,దైనందిక జీవితంలో యోగా ప్రాముఖ్యత సంబంధిత అంశాలపై చేసిన ప్రసంగాలను ప్రత్యక్షం ప్రసారం చేశారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన మాసోత్సవాల కార్యక్రమాల్లో యోగా పోటీలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, మెమెంటోలను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అందించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులందరూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్, డిఎంహెచ్ఓ ఫైరోజా బేగం, మున్సిపల్ కమీషనర్ మల్లిఖార్జునతో పాటు అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలు నీ తోక కట్‌చేసి సున్నం పెట్టే రోజు వస్తుంది..!

- బెదిరింపులు, దౌర్జన్యాలకు ప్రజాస్వామ్యంలో తావులేదని గుర్తుంచుకో..- ఐదేళ్ళు మంత్రిగా చేసిన నీకు సీటు ఇవ్వలేదంటే నీస్థానం ఏంటో తెలియదా- గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం- రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, జూన్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

గుంతకల్లు నియోజకవర్గానికి వలస వచ్చి దౌర్జన్యాలు, బెదిరింపులతో రాజకీయాలు చేసుకుంటూ పోవాలనుకుంటే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తోకను ప్రజలు కట్‌చేసి సున్నం పెడతారని రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను బెదిరిస్తూ గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ ఆయన మండిపడ్డారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తన ప్రసంగంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ హింసా రాజకీయాలను ప్రేరేపిస్తూ శాంతియూతంగా ఉన్నటువంటి గుంతకల్లు నియోజకవర్గంలో అలజడి సృష్టించేలా మాట్లాడారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎవరూ పోటీ చేయకూడదని, ఎన్నికలకు ముందే మా పార్టీలో చేరాలని లేకపోతే తోలుతీస్తాం, తోకలు కట్‌చేస్తా ం అని బెదిరించారని మరోమారు ఆయన ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని ఎమ్మెల్సీ హెచ్చరించారు. గతంలో ఐదు సంవత్సరాలపాటు మంత్రిగా పనిచేసినా మీ పనితీరు నచ్చక మీకు సీటు కూడా ఇవ్వలేదంటే మీస్థానం ఏంటో ఇప్పటికైనా తెలుసుకోవాలన్నారు. కర్నూల్ జిల్లాలో రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసి చివరకు అక్కడ తోక కట్ చేస్తే చంద్రబాబు దయతో గుంతకల్లుకు వలస వచ్చి ఇక్కడ దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడుతూ హింసాత్మక రాజకీయలు చేసుకుంటూ పోతే ప్రజలు సహించరన్నారు. గుంతకల్లు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే అరాచకాలపట్ల విసిగిపోయారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేస్తా, లోకేష్ రెడ్‌బుక్ క్లోజ్ చేసినా నేను మాత్రం రెడ్‌బుక్ ఓపెన్ చేస్తానని బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మీ తాటాకు చప్పుళ్లకు భయపడేందుకు సిద్ధంగా లేరన్నారు. మీకు అంతకన్నా గట్టిగా సమాధానం చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. కాలం చాలా గొప్పదని రాబోయే స్థానిక ఎన్నికల్లో గుమ్మనూరు జయరాం చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెబుతుందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు.

## యోగాను జీవన విధానంగా మార్చుకోవాలి



యోగాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**మొదటిపేజి తరువాయి...** జాయింట్ కలెక్టర్లు సన్మానించారు. ఈ సందర్భంగా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ దివాకర్, వివేకానంద యోగా



. యోగా చేస్తున్న జిల్లా ఎస్పి జగదీష్

కేంద్ర రాజశేఖర్‌రెడ్డి, పతంజలి స్వాభిమాన్ ట్రస్ట్ రవిప్రసాద్, బ్రహ్మకుమారిస్ శారదా, ఆర్ట్ ఆఫ్ లివింగ్ మమత, సద్గురు ఈష ఫౌండేషన్ ఆదిత్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, ఆయా శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను అందచేసి సన్మానించారు. అనంతరం డిఎంహెచ్ఓ, ఆయుష్ అధికారులను, యోగా గురువులను, సన్మానించడం జరిగింది. ఆ తరువాత జిల్లా కలెక్టర్‌కు శాలువా కప్పి మొక్కను అందచేసి నగరపాలక సంస్థ కమీషనర్ సన్మానించారు. జిల్లా ఎస్పి, జాయింట్ కలెక్టర్, జెడ్పి చైర్‌పర్సన్, తదితరులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్లాస్టిక్ బ్యాగ్ అంటూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగ్స్‌ను అందచేశారు. అనంతరం యోగా ప్రతిజ్ఞ చేసి, జాతీయగీతం ఆలపించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మాజీ మేయర్ ఎం.స్వరూప, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, నగర పాలక సంస్థ కమీషనర్ బాలస్వామి, డిఆర్‌డిఏ పిడి శైలజ, ఆయుష్ అధికారులు డాక్టర్ రామ్‌కుమార్, లాల్యానాయక్, నగర పాలక సంస్థ డిప్యూటి కమీషనర్ పావని, డిపిఓ నాగరాజునాయుడు, జెడ్‌పి సిఇఓ శివశంకర్, డ్వామా పిడి సలీంబాషా, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఐఅండ్‌పిఆర్ డిపిఆర్ఓ బాలకొండయ్య, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా గురువులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, పెద్దఎత్తున ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలు ప్రజలను వెంటాడుతున్నాయి..

**మొదటిపేజి తరువాయి...** ఇవ్వడం వలన రైతుకు ఉన్న భూమితో పాటు సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమి వారి పేరుపై చూపుతోందన్నారు. దీనివల్ల వారికి ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడంలేదని.. అందుకే జాయింట్ పట్టా రైతులకు ఎంత పొలం ఉంటే అంతే పొలం ఆన్ లైన్‌లో చూపేలా ప్రభుత్వ అధికారులు సబ్ డివిజన్లు చేయాలన్నారు. దీనిని రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు బాధ్యత తీసుకోవాలని..ఈనెల 30వ తేదీ లోపు సచివాలయాల్లో రైతులను దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఈ సేవలకు గతంలో 500 రూపాయలు చెల్లించాల్సి ఉండేదని.. ప్రస్తుతం 50రూపాయలు చెల్లిస్తే చాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. అలాగే విద్యుత్ బిల్లులు ఎక్కువగా వచ్చిన నేపథ్యంలో తల్లికి వందనం పథకం చాలా మందికి అందలేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి వచ్చే సోమవారం ఆరు మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ఈ గ్రీవెన్స్‌లో తహసిల్దారులతో పాటు సర్వేయర్లు, విద్యుత్, విద్యా శాఖ అధికారులు తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కడా ఇబ్బందులు పడకూడదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం అందేలా చూడాలని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం



యోగా నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో**

11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కే.ఎస్.ఎన్ మహిళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా యువభారత్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 6:30 నుండి 7:30 గంటల వరకు కళాశాలలోని ఆడిటోరియంలో ప్రత్యేక యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.సి సత్యలత మాట్లాడుతూ ప్రపంచానికి మన ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన బహుమతి యోగాడే అని భారత్‌లో పుట్టిన యోగాను ప్రపంచ దేశాలన్ని గుర్తించాయని, యోగా చేయడం వల్ల యోగులు, యోగ్యులు, అవుతారని యోగ సాధనతో మనలో క్రమశిక్షణ పట్టుదల పెరుగుతుందని క్రమశిక్షణ పట్టుదలతో మనం ఏదైనా సాధించవచ్చు అని యోగాను రోజువారి జీవితంలో భాగం చేసుకోవాలని, యోగా మనకు ప్రథమ డాక్టర్ సర్వరోగ నివారిణికి మూలం యోగ మన సంస్కృతి, సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమని భారత సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడమే లక్ష్యంగా యోగాను ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా ఆచరించి యోగ పాటిస్తే జీవితంలో మెరుగైన ఫలితాలు వస్తాయి. ఈ యోగాతో ఆనందం, ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవడంతో పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చని తెలియ జేస్తూ, ప్రపంచానికి భారతదేశ ప్రసాదించిన దివ్యవరం యోగ ఆరోగ్యాన్ని కాకుండా ఆయుష్షును పెంచే యోగా మన జీవన విధానం కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మేరా యువభారత్ యోగా నిపుణులు వివిధ రకాల యోగాసనాలు ప్రాణాయమాలు నేర్పించారు. యోగా ద్వారా పొందే శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత ఏకాగ్రత, ఒత్తిడి నుంచి విముక్తి మొదలైన ఈ ప్రమాణాలను కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బందితోపాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



యోగాను నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జూన్ 21 ప్రభాతవార్త**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ.. యోగా అనునది భారతదేశం ప్రపంచానికి వారసత్వ సంపదగా అందించిందని, యోగా అనునది ఒక కళ, ఇది ఏ మతానికి చెందినది కాదన్నారు. యోగా మనిషిని నా నుండి మనం అనే విధానం వైపుకు నడిపిస్తుందన్నారు. మనిషికి మానసిక ఒత్తిడి తగ్గించి, మానసిక ఆనందంతో పాటు శారిక దృఢత్వాన్ని, మనోస్థైర్యాన్ని కలిగిస్తుందని విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు తెలియచేసారు. అనంతరం ప్రముఖ పతంజలి యోగా శిక్షకులు జేనేక్స్ రవి ప్రసాద్, జిల్లా పతంజలి యోగా అధ్యక్షుడు, ప్రముఖ పతంజలి యోగా శిక్షకురాలు కృష్ణవేణి, పతంజలి జిల్లా ఉపాధ్యక్షులు గోవింద రెడ్డి ఎస్కెయు శిక్షణలో యోగాను కళాశాల ఇండోర్ స్టేడియంలో వివిధ రకాల ఆసనాలతో యోగా సాధన చేయించారు. యోగాలో పెద్ద సంఖ్యలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.దేవకీ మణి, డా.కెపి.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం.బాబా ఫక్రుద్దీన్, డా.ఎన్.రసూల్, ఎన్‌సిసి ఎఎన్‌ఓ ఎం.జైను బేగం, ఫిజికల్ డైరెక్టర్ జి.ప్రసాద్, శ్రీ ఎం.సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాతో మహా విజ్ఞానం మీ సొంతం



యోగా నేర్పుతున్న నీవనీత్, కార్యక్రమంలో పాల్గొన్న వారు

**అనంతపురం జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో**

యోగాతో మహా విజ్ఞానాన్ని మీ సొంతం చేసుకోవచ్చునని ప్రముఖ యోగా గురువు నీవనీత్ అన్నారు. శనివారం స్థానిక ఎల్ఆర్‌జి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాదాపు 500 మంది విద్యార్థులతో యోగాలో శిక్షణ ఇచ్చారు. భారత ప్రదాని నరేంద్రమోడ్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్న విషయం విధితమే. ఈ సందర్భంగా పాదర్ బొంతు ప్రసాద్ మాట్లాడుతూ, యోగా వల్ల శారీరిక సామర్థం పెరగడంతో పాటు మానసిక ఉల్లాసంతో కూడిన దివ్యమైన జ్ఞాపక శక్తి లభిస్తుందన్నా క్రమం తప్పకుండా యోగాసనాలు చేయడం వల్ల ఆధ్యాత్మికసంపత్తి తో కూడిన జ్ఞానం అలవడుతుందన్నారు. మారుతున్ని వాతావరణ పరిస్థితుల వల్ల మానవుని మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. వివిధరకాల కాలుష్యాల భారినపడి మానవుని జీవన ప్రమాణ స్థాయి తగ్గుతొందన్నారు. అంతేకాకుండా తీవ్రమైన మానసిక వత్తిడిఖికి ఒత్తిడికి గురై మెదా సంపత్తిని కోల్పోతున్నా. రన్నారు. యోగాలో అనేక రుగ్మతలను జయించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ శెఖర్, భోదనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



యోగా చేస్తున్న విద్యార్థులు

**నార్పల జూన్ 21, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నార్పల క్రాసింగ్ లో ఉన్న ప్రైవేట్ పాఠశాల అయినా శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆవరణలో 11 అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల యజమానులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా ప్రైవేట్ పాఠశాలలు అంటే క్రమశిక్షణతో చదువు చెప్పడమే కాదు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఎంతో ఆహ్లాదకరంగా జరిపామన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన పిల్లల లో మానసిక ఒత్తిడి తగ్గడంతోపాటు మనసు ప్రశాంతతతో మెదడు చురుకుగా పనిచేస్తుందన్నారు. యోగా చేయడం వలన శక్తి, జ్ఞాపకశక్తి, ఆత్మ ధైర్యాన్ని పెంపొందిస్తుంది అన్నారు. విద్యార్థులు ఉల్లాసంగా ఆసనాలు చేసి, ఉత్సాహంగా చదువుకోవాలన్నారు. ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రైవేట్ పాఠశాలల యజమానులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ తేజోవంత రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు, మరియు పిల్లలు పాల్గొన్నారు.

# సమిష్టిగా పని చేసి వైయస్సార్‌సిపిని బలోపేతంకు చేయండి

**- సాకే చిరంజీవి కు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత సూచన**



అనంతను సన్మానిస్తున్న సాకే చిరంజీవి

**అనంతపురం సిటీ, జూన్ 21 ప్రభాతవార్త**

అందరూ సమిష్టిగా పని చేసి వైఎస్ఆర్‌సీపీ ను బలోపేతం చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నాయకులకు సూచించారు. ఎస్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితుడైన సాకే చిరంజీవి శనివారం సాయంత్రం అనంతను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమ ర్థవంతంగా నిర్వర్తించాలని సాకే చిరంజీవికి సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత, గిరిజనులపై దాడులు అధికం అయ్యాయన్నారు. ఇటీవల అనంతపురంలో గిరిజన విద్యార్థిని హత్యకు గురైన విషయాన్ని ప్రస్తావించారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైసీపీ ఎస్టీ సెల్ తరపున పోరాటం చేయాలన్నారు. ఏడాది వ్యవధిలోనే ప్రభుత్వం తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పద వులు అందుకున్న వారంతా సమన్వయంగా పని చేయాలని, మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, 24 డివిజన్ కార్పొరేటర్ సంపంగి రామాంజనేయులు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులునాయక్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే శ్రీనివాసులు, నగర అధ్యక్షులు గుజ్జన శివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్, జిల్లా కార్యదర్శి వీర, పట్టణ ఉపాధ్యక్షులు చక్రి నాయక్, యూత్ నాయకులు సాకే శివశంకర్, ఎస్టీ సెల్ నగర కార్యదర్శులు మణికంఠ, మాజీ డైరెక్టర్ నాగేంద్రరావు, నాయకులు గుజ్జల నారాయణ, గుజ్జల నాగరాజు సాకే పెద్దన్న, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, ఎస్సీ నాయకులు సంగమేష్, గుజ్జల హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో**

# ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం




యోగాపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అనంతపురం, జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్.ఎన్.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవంని ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ మాట్లాడుతూ.. యోగా అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం అని కొనియాడారు. ఇది హిందూత్వ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగం అన్నారు. నిత్యం యోగా చేయడం వల్ల ఫిజికల్ హెల్త్‌తో పాటు, మెంటల్ హెల్త్ మెరుగవుతుందన్నారు. అన్ని సమస్యలకు యోగా పరిష్కారంగా చెబుతుందన్నారు. యోగ మన దేశ ప్రాచీన సంపద. ఋషుల కాలం నుంచి యోగా ఉంది. బాడీ, మైండ్, సోల్‌ను కనెక్ట్ చేస్తుంది. చరిత్ర గర్వగా చెప్పుకునేలా శ్వాస, శరీరం, సఖ్యత ఒకే గొడుగు కిందకు రానున్నాయి. "ఒక భూమి.. ఒక ఆరోగ్యం కోసం యోగా" అనేది ఈ ఏడాది యోగా థీమ్‌గా ఉంది. ప్రపంచం మొత్తం మీద ఉద్రిక్తత వాతావరణం, అశాంతి, అస్థిరత నెలకొందని అసోసియేట్ డీన్ వ్యాఖ్యానించారు. అటువంటి పరిస్థితుల్లో యోగా శాంతి, ఆయురారోగ్యాలను కోరుకుంటూ యోగాను విశ్వవ్యాప్తం చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థిని విద్యార్థులకు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్.నారాయణ రెడ్డితో పాటుగా బోధన, బోధనేతర సిబ్బంది తో పాటుగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆర్డీటీకి అండగా నిలుదాం పేరుతో**

# నేడు అనంతపురంలో క్రికెటర్ల ర్యాలీ

- కేంద్రం వెంటనే ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలి
- మీడియా సమావేశంలో జిల్లా సీనియర్ క్రికెటర్లు డిమాండ్




నిర్వహించే క్రికెట్ అభిమానుల ర్యాలీ పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో**

కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ తో ఈనెల 22వ తేదీన అనంతపురం నగరంలో జరగబోయే ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను విజయవంతం చేయాలని, జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి క్రికెటర్లు, క్రికెట్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఉమ్మడి అనంతపురం జిల్లా సీనియర్ క్రికెటర్లు మచ్చా రామలింగారెడ్డి, భీమ లింగారెడ్డి, ప్రసాద్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, కమలాకర్ నాయుడు, సురేష్‌లు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా సీనియర్ క్రికెటర్లు శనివారం స్థానిక నీలం సంజీవరెడ్డి స్టేడియంలోని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ క్రికెటర్ మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని తిరిగి అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థ సేవలు అందించాలని ఆకాంక్షించారు. గత 55 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థ విద్య, వైద్యం, క్రీడరంగాలలో అనేక సేవ కార్యక్రమాలు అందించిన విషయం ప్రతిఒక్కరికి తెలుసునని జిల్లాలో ప్రతి ఒక్కరూ ఆర్డీటీ అండగా నిలవాలని అన్నారు. నేడు 22న జరిగే ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను జిల్లాలోని ప్రతి క్రికెటర్ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ క్రికెటర్ భీమలింగారెడ్డి మాట్లాడుతూ.. ఆర్డీటీకి అండగా నిలుద్దాం ర్యాలీ ఆదివారం ఈనెల 22వ తేదీన అనంతపురం నగరంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి ప్రారంభమై సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ కలెక్టర్ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు సాగుతుంది తెలిపారు. సీనియర్ క్రికెటర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లతో ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీని నిర్వహించి ఆర్డీటీకి అండగా జిల్లాలోని క్రికెటర్లు నిల్వడం గర్వకారణం అని అన్నారు. అనంతరం ఆర్డీటీకి అండగా ఉందాం ర్యాలీ పోస్టర్‌ను సీనియర్ క్రికెటర్లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీనియర్ క్రికెటర్లు సురేష్, కమలాకర్ నాయుడు, చంద్రమోహన్ రెడ్డి, మురళి, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకోదండరామస్వామి ఆలయంలో పూజలు

**అమడగూరు, జూన్ 21 ప్రభాతవార్త**

మండలంలోని ఆమడగూరు పంచాయతీ ఏ.కొత్తపల్లి బొబ్బిలి కోట గ్రామంలో వెలసిన శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు పంచామృతం తీర్థప్రసాదాలు వంపిణీ చేశారు. స్వామివారికి గ్రామస్తులు మంజుల వెంకటమ్మ కుటుంబసభ్యులు నూతన వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు.

# యోగా నిరంతర ప్రక్రియ కావాలి

**- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి**



యోగా చేస్తున్న దృశ్యం

**శింగనమల, జూన్ 21 ప్రభాతవార్త**

యోగాని కేవలం ఒక మాసానికి మాత్రమే పరిమితం చేయకుండా యోగా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి తెలిపారు. శనివారం మండల పరిధిలోని గుమ్మేపల్లి, కల్లుమడి గ్రామ సచివాలయాల్లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, గుమ్మేపల్లి సర్పంచు డేగల లలితమ్మ, కల్లుమడి సర్పంచు పక్కీరమ్మ, టిడిపి నాయకులు సిప్టి వెంకటరమణ, డేగల శ్రీనివాసులు, పాల్‌రెడ్డి, లక్ష్మయ్య, శేఖర్, ఉమాపతినాయుడు, రాజు, కంబగిరి, హరీష్, రామాంజి, ఓబులేసు, పంచాయితీ కార్యదర్శిలు లీలావతి, నాగరాజు, పవన్‌కుమార్‌రెడ్డి, తరుణ్, ఓబిరెడ్డి, నవీన్‌కుమార్, హెల్త్ డిపార్ట్‌మెంట్ స్వేత, మోహనమ్మ, ఆశావర్కర్లు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**పయ్యావుల శ్రీనివాసులు చేతుల మీదుగా**

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కూడేరు, జూన్ 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పి నారాయణపురం గ్రామానికి సంబంధించిన మకర చిన్న ఈశ్వరయ్యకు 35,000, రామాంజనేయులుకు 1,10,000. ఉస్టిలి చంద్రశేఖరరెడ్డికి 35,000రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్)కింద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు చేతుల మీదుగా అనంతపురంలోని ఆయన స్వగృహములో సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని కూడేరు మండలానికి చెందిన వివిధ అనారోగ్య కారణాలతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న పది మందికి చెక్కులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని అన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్ నాగరాజు మరియు నారాయణపురం తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**అనంతపురం న్యూటౌన్, జూన్ 21 ప్రభాతవార్త**



ఏఓకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రతిభ భారతి, వివిఎస్ఐవి రాష్ట్ర అధ్యక్షుడు టిపి రామన్న, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వై.ఓబులేష్, ఎఐఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాలతో కలిసి కలెక్టర్ ఆఫీసులో ఏఓకి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలలో అనే సమస్యలు తాండవిస్తున్నాయి. జిల్లాలో దాదాపుగా వందకు పైగా ప్రభుత్వ వసతి గృహాలు ఉన్నాయి. వాటిలో చాలా వసతి భవనాలకు పక్క భవనాలు లేక ఇతర ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తున్నారన్నారు. దానివల్ల అక్కడ విద్యార్థులకు పడుకోవడానికి కూడా సరిగ్గా వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున పక్క భవనాలు లేని వసతి గృహాలకు వెంటనే సంబంధిత శాఖ ద్వారా కొత్త భవనాలు మంజూరు చేయాలని కోరారు. కావున జిల్లాలో ఉన్నటువంటి అన్ని వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించి, పక్క భవనాలు లేని వాసవి గృహాలకు కొత్త భవనాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# కూడేరు డిప్యూటీ తహసీల్దార్‌గా ఉదయభాస్కర్



**కూడేరు, జూన్ 21 ప్రభాతవార్త**

మండల తహసీల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహసీల్దార్ గా ఉదయభాస్కర్ శనివారం రోజున పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన గుంతకల్లు ఆర్డీవో ఆఫీసు కార్యాలయం నుండి బదిలీపై కూడేరుకు రావడం జరిగినది. ఈ సందర్భంగా కూడేరు మండల కార్యాలయ సిబ్బంది ఆయనకు సాధార స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని ప్రజల సమస్యలను నా పరిధిలో ఉన్నటువంటివి పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు.

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడిగా అర్చన

**అనంతపురం న్యూటౌన్, జూన్ 21 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడిగా జి.అర్చన నియామకం అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఏడి వినోద్ చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. నూతన ఏడి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అదే రోజు ఏడి వినోద్ కూడా రిలీవ్ అయ్యి కొత్త జిల్లాలో జాయిన్ అయ్యారు.

# బచ్పన్ పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవం



యోగాసనాలు వేస్తున్న చిన్నారులు

**అనంతపురం, జూన్ 21 ప్రభాతవార్త బ్యూరో**

స్థానిక బచ్పన్ పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాసనాలు నిర్వహించారు. పిల్లలకు విద్యార్థి దశ నుండి యోగ సాధన చేయడం ద్వారా మంచి ఆరోగ్యం, సాధన శక్తితో అలాగే క్రమశిక్షణతో కూడిన జీవితం గడుపుతారన్నారు. పిల్లలకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పొన్నపు రెడ్డి లక్ష్మిసరిత రెడ్డి, ఉపాధ్యాయనిలు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**అనంతపురం రూరల్, జూన్ 21 ప్రభాతవార్త**



యోగాసనాలు నిర్వహిస్తున్న దృశ్యం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొంద వచ్చు. రోజూ యోగ చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండ వచ్చని డిప్యూటీ ఎంపీడీవో వెంకటనా యుడు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పాపం పేటలో 11వ అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, అనంత అర్బన్, రాప్తాడు ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, పరిటాల సునీత, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశించడంతో వారి ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా కార్యక్రమాలు ఏ నారాయణపురం పంచాయతీలోని పాపంపేటలో నిర్వహించడం జరిగిందన్నారు. యోగా అనేది మనిషికి ఎంత అవసరమో అందరూ తెలుసుకోవాలన్నారు. యోగా చేయడం వల్ల చిన్న తనం నుంచే పిల్లల్లో క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవడుతుందన్నారు. యోగ సాధనతో పలు రకాల మానసిక ఒత్తిడుల నుంచి విముక్తి పొందడంతో పాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో యోగాంధ్రా కార్యక్రమం

**యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం: సర్పంచ్, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శి. గ్రామ అధ్యక్షుడు,టిడిపి నాయకులు**



పాఠశాల విద్యార్థులతో యోగా చేయిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూన్ 21 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఏపీ ప్రభుత్వం, ఏమ్మెల్యే పరిటాల సునీత,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున 11వ అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచ్ ప్రశాంత్ కుమార్, ఎంపీటీసీలు, టిడిపి గ్రామ అధ్యక్షుడు పెద్దన్న, పంచాయతీ కార్యదర్శి మల్లికా ర్జున, శ్రీపి నాయకులు కార్యకర్తలు, అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన ఉద్దేశంతోనే కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు యోగా కార్యక్రమాన్ని నెల రోజులపాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితంలో యోగఒకభాగంచేయాలన్నారుఅందరూ యోగాన్ని సాధన చేయాలని యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరాధన కార్యక్రమాల వాల్ పోస్టల్ విడుదల



బైబిల్ మిషన్ ఆరాధన వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జూన్ 21 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం టీవీ టవర్ సమీపంలోని బైబిల్ మిషన్ దైవ సన్నిధిలో ప్రతి ఆదివారం ఉదయం 11 గంటల నుంచి రెండు గంటల వరకు బైబిల్ మిషన్ చర్చి ఆరాధన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని బైబిల్ మిషన్ ఏవో బందెల రాజు, జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు తెలిపారు. దేవుని మహా కృపను బట్టి దేవుడు ఎం దేవదాస్ అయ్యగారికి బయలుపరిచిన బైబిల్ మిషన్ హెడ్ ఆఫీస్ గుంటూరు. బైబిల్ మిషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ శామ్యూల్ కిరణ్ అయ్యా ప్రార్థనా ప్రోత్సాహంతో గడచిన ఏడు సంవత్సరములు అనంత నగరంలోని టీవీ టవర్ దగ్గర బైబిల్ మిషన్ దైవ సన్నిధి మందిరం జరుగుచున్న విషయం అందరికీ తెలిసిన విషయమేఅని ప్రతి ఆదివారం ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు జరుగుచున్న బైబిల్ మిషన్ ఆరాధన వాల్ పోస్టర్లు ఆటో స్టిక్కర్స్ ఫ్లెక్సీలు ఈ దినం అనంతపురం జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు గౌరవనీయులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన ప్రార్థన చేసి కమిటీ వారందరూ ప్రార్థన చేసి పోస్టర్లు విడుదల చేశారు. స్థానిక సంఘ కాపరి బైబిల్ మిషన్ ఏవో. రెవరెండ్ బందెల రాజు మరియు సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతపురం రాప్తాడు ప్రజలందరి కొరకు దైవ ప్రార్థన జరిగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పాస్టర్ మార్కు, జాన్ సెక్రెటరీ మనుషే, కమిటీ సభ్యులు పాస్టర్ జాషువా జాంగిర్ మరియు పాస్టర్ శాంత వర్ధన్, పాస్టర్ లాబాను సుధాకర్, జోసెఫ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జింక సూర్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



జింక సూర్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిడిపి నాయకులు

**అనంతపురం రూరల్, జూన్ 21 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ టిడిపి మండల కన్వీనర్ గా ఎంపికైన జింక సూర్యనారాయణకు టిడిపి నాయకులు ఆంజనేయులు, అల్లిపిరా, ఈశ్వరయ్య, ఆదినారాయణ, కుళ్లాయి బాబు, ఈశ్వర్ రెడ్డి, రాజేష్, హుస్సేన్ ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమంద చేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# లీడర్షిప్, ఎఫ్ఎన్ఎల్ ట్రైనింగులు వాయిదా వేయాలి

**అనంతపురం న్యూటౌన్, జూన్ 21 ప్రభాతవార్త**

రాష్టంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్ కార్యక్రమము, కిట్ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం జరుగుతుందని, మరి ఇలాంటి కీలక తరుణంలో ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు వారం రోజులపాటు లీడర్షిప్ ట్రైనింగ్స్, ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ల్ల ఏర్పాటు చేయడం సబబు కాదని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఆర్.శ్రీనివాస్ నాయక్ ఒక ప్రకటనలో సూచించారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఏవైనా బడి ప్రారంభంలో కాకుండా వేసవి సెలవుల్లోనే నిర్వహిస్తేనే బాగుంటుందని, వచ్చే సోమవారం నుండి పాఠశాలల్లో ఓవైపు రెగ్యులర్ తరగతుల పాఠ్యాంశ బోధన మరొకవైపు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమం కొనసాగే కీలక తరుణంలో ఇలాంటి శిక్షణా కార్యక్రమాలకు ఉపాధ్యాయులను పంపించడం వల్ల బడి ప్రారంభంలోనే పాఠశాలల్లో విద్యా బోధనకు అవరోధం ఏర్పడుతుందని, కావున ఈ శిక్షణా కార్యక్రమాలను వేసవి సెలవుల్లో నిర్వహించాలి లేదా శిక్షణ తరగతులు రెండు నెలల పాటు వాయిదా వేసి ఉపాధ్యాయులు పాఠశాలల్లో విరివిగా పాఠ్యాంశ బోధన చేయు విధంగా, ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించుకునే విధంగా అవకాశం ఇవ్వాలని ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

04ATP13_04ATP13.qxd 21-06-2025 PM 11:00 Page 1



# యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం జీవిత లక్ష్య సంకల్ప సిద్ధి సాధ్యం -ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

- యోగా ని భారతదేశం ప్రపంచానికి పరిచయం చేసింది
- వేల మందితో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు మెప్మా ఆధ్వర్యంలో ట్యాబ్ లను పంపిణీ
- స్వర్ణంధ్రా స్వచ్ఛాంధ్ర లో భాగంగా క్రీడా మైదానం ఆవరణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే




యోగాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే సురేంద్రబాబును ఆహ్వానిస్తున్న దృశ్యం, యోగాంధ్ర కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే




యోగాసనాలు చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, యోగాసనాలలో వందలాది మంది పాల్గొన్న దృశ్యం

**కళ్యాణదుర్గం, జూన్ 21 ప్రభాతవార్త :** భారతదేశ సంస్కృతిలో భాగమైన యోగాసనాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచంలో యోగ విశిష్టతను చాటి చెప్పేందుకు జూన్ 21వ తేదీన యోగడే నిర్వహించడం దేశానికే గర్వకారణం అని, రాష్ట్రంలోని విశాఖ పట్నం మహానగరం లో చేపట్టిన యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించబోతున్నారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్త యోగ డే సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో భాగంగా యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఎన్ సిసి విద్యార్థులు డ్రమ్ము వైద్యాలతో ఘనంగా స్వాగతం పలికి సెల్యూట్ చేశారు. అనంతరం పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, డీఎస్పీ రవి బాబు, మున్సిపల్ కమిషనర్ వంశీధర భార్గవ్, మండల విద్యా శాఖ అధికారి విజయ కుమారి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి యోగా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ యోగ ఎంత ప్రాచీనమైనదో అంత అమూల్యమైనదని, ఎంత పురాతనమైనదో అంత నిత్య నూతనమైనది మనదేశంలో ఉద్భవించిన ప్రాచీన విజ్ఞాన శాస్త్రాలలో భారతీయ యోగ శాస్త్రం నేర్చుకునేందుకు ప్రపంచ దేశాలు పోటీ పడుతున్నాయన్నారు. యోగాతో శారీరక సామర్థంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తాయని అన్నారు, భారతీయ జీవన విధానంలో అంతర్భాగమైన యోగ విద్య ఆదిలో ఆధ్యాత్మికపరంగా ప్రాచుర్యం పొందితే ఇప్పుడు ఆరోగ్యం దృష్ట్యా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని. రేపటి సమాజం ఆరోగ్యంతో కళకళలాడాలంటే యోగా తప్పనిసరి అన్నారు.. 75 ఏళ్ల వయసులో కూడా ముఖ్యమంత్రి ఉల్లాసంగా పనిచేస్తున్నారంటే యోగానే కారణమన్నారు. నిత్యం ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఒత్తిడి, శారీరక శ్రమలతో పనిచేసే వారందరూ జీవితంలో యోగా సంపూర్ణ ఆరోగ్యానికి, మానసిక ఒత్తిడిని తగ్గించి,ప్రశాంతత, ఆరోగ్యం కలిగిస్తుందన్నారు. ప్రతి రోజు వ్యాయామంతో పాటు యోగాసనాలు అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘం ఆర్పీలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి వృక్ష ప్రాధాన్యతను చాటిచెప్పారు. వృక్ష సంపదను అభివృద్ధి చేయడంలో అందరూ బాధ్యత వహించాలన్నారు. అంతకుముందు యోగా మాస్టర్లు సంపత్ కుమార్ నబీరాసూర్, ఓం శాంతి సోదరి కమలాక్షి, అధికారులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజేష్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వందలాదిమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకొందాం

## ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ సూచన.



యోగ డే సందర్భంగా యోగా చేస్తున్న దృశ్యం

**రాయదుర్గం జూన్ 21ప్రశభాతవార్త** యోగాసాధనతో ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకుందామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సూచించారు. ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాయదుర్గం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో శనివారం సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా యోగాకు విస్తృత ప్రచారానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. విశాఖ నగరంలో మోడీ సమక్షంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వాహణలో చరిత్ర సృష్టించారన్నారు. ఒకే సారి లక్షల మందితో సామూహిక యోగా చేయించి గిన్నీస్ బుక్ రికార్డు సాధించటం చాలా గొప్ప విషయమన్నారు. యోగాను విస్తృతంగా మరింత ముందుకు తీసుకెళ్లడానికి దోహదపడుతుందని తాను బలంగా నమ్ముతున్నానన్నారు. తాను స్వతహాగా యోగా చేసిన తరువాత పొందిన అనుభూతి గురించే చెపుతున్నానన్నారు. ఇంతటి మానసిక ప్రశాంతత, సానుకూల ఆలోచనలు మరేందులోనూ అగుపించవన్నారు. నేటి సమాజంలో రోజు రోజుకు మానసిక వత్తిళ్లు, సమస్యలు అధికమవుతున్నాయన్నారు. అతి చిన్న సమస్యను పెద్దదిగా ఊహించుకొంటూ నిత్యం దాంతో సతమతమవడం జరుగుతోందన్నారు. అలాగే పెరుగుతున్న గాలి, నీరు, వాతావరణ, ఆహార కాలుష్యంతో అనేక జబ్బులు, అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. వీటన్నిటిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ మనల్ని మనం చక్కగా తీర్చి దిద్దుకోటానికి అనునిత్యం యోగా కీలకపాత్ర వహిస్తుందన్నారు. ఇప్పటికే చాలా మంది యోగాను దినచర్యలో భాగం చేసుకొన్నారని తెలియచేసారు. యోగాను నిత్యం తాము ఆచరించటంతో పాటు మరింత వేగంగా ప్రజా బాహుళ్యం లోకి తీసుకెళ్ళతామని ప్రతి ఒక్కరితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు.

# అక్రిడేషన్ ఉన్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ - డీఈవో. జి కృష్ణప్ప

## జిల్లాలోని అన్ని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను ఆదేశించారు



డీఈవో. జి కృష్ణప్ప

**కొత్తచెరువు జూన్ 21 ప్రభాతవార్త** శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు ఆన్ఎయిడెడ్ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్యాల కరస్పాండెంట్ల కి జిల్లాలో అక్రిడేషన్ కలిగి ఉన్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకి 50 శాతం ఫీజు రాయితీ 2025. 26 విద్యా సంవత్సరానికి అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి.కృష్ణప్ప ఆయా ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలకు ఆదేశించారు జూన్ 5 న 2025 జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఏపీయూడబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ప్రధాన కార్యదర్శి బాబు ఐజే యు కౌన్సిల్ సభ్యులు. శ్రీనివాసులు ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు లెక్కల హరి మరియు కౌన్సిల్ సభ్యులు వివిధ పత్రికలలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులు కలసి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు కరువు ప్రాంతమైన సత్యసాయి జిల్లాలో జర్నలిస్టులు తమ పిల్లలకు ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించారు అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ డీఈవో జి కృష్ణప్ప కి జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అమలయేల చూడాలని ఆదేశించారు ఈ మేరకు డిఈఓ స్పందిస్తూ జిల్లా వ్యాప్తంగా విద్య అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 ఫీజు రాయితీ ఆమోదించే విధంగా ప్రైవేటు పాఠశాలలు చర్యలు తీసుకోవాలని డీఈవో ఆదేశించారు ఆయా మండలాల్లో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు 50 ఫీజు రాయితీ అందేలా చూడాలని ఉప విద్యాశాఖ అధికారి, ఎంఈఓల ను ఆదేశించారు.

# ఒక్క రోజుతో యోగా ఆగకూడదు..

- సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి రోజు యోగా చేయాలి..
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు..
- నసనకోట ఎంజేపీ పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమం..
- పిల్లలతో కలిసి యోగా, అల్పాహారం చేసిన ఎమ్మెల్యే సునీత..



పాఠశాల విద్యార్థులతో కలిసి యోగా చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, జూన్ 21 ప్రభాతవార్త** అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున మాత్రమే యోగా చేస్తే సరిపోదని.. ప్రతి రోజు ఇది మన దైనందిన కార్యక్రమంగా మారాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట సమీపంలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. విశాఖలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబులు పాల్గొన్న యోగాంధ్ర కార్యక్రమం స్ఫూర్తితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 6.30గంటల నుంచి 8గంటల వరకు యోగా చేశారు. చిన్నారులు, ఉపాధ్యాయులు, అధికారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగా కార్యక్రమం అనంతరం ఎంజేపీ పాఠశాలలో చిన్నారులకు అల్పాహారం వడ్డించి వారితో కలిసి తిన్నారు. ముందుగా పాఠశాల పరిసరాలు, వంటశాలను పరిశీలించారు. అనంతరం చిన్నారులతో పలు అంశాల గురించి ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ యోగా అన్నది ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మనకున్న వరం అన్నారు. యోగా అనే దివ్యమైన శక్తిని మనం ప్రపంచానికి అందించామన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి ఇది చక్కటి మార్గమన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల రోజుల పాటు యోగాంధ్రలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం అయ్యేలా చూశారన్నారు. అయితే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజునో లేక ఆ నెల రోజుల పాటు యోగా చేయడం కాదని.. ప్రతి రోజు దీనిని సాధన చేస్తేనే మంచి ఫలితం ఉంటుందన్నారు. ఇక నుంచి యోగా మన రోజువారి కార్యక్రమాలలో భాగం కావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. అనంతరం విద్యార్థినులకు పాఠ్య పుస్తకాలు, సామాగ్రి పంపిణీ చేశారు.

# నేడు ఎంటిఎస్ టీచర్లకు బదిలీల కౌన్సిలింగ్

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 693 ఖాళీలు
- 594 మంది ఎంటిఎస్ టీచర్లు
- దూర ప్రాంతాల్లోని పాఠశాలల్లోనే ఖాళీలు
- అలా అయితే కౌన్సిలింగ్‌ను బాయికట్ చేస్తామంటున్న ఎంటిఎస్ టీచర్లు



డీఈఓతో మాట్లాడుతున్న ఎంటిఎస్ టీచర్లు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 21 ప్రభాతవార్త** ప్రభుత్వ సాధారణ ఉద్యోగులతో పాటు రెగ్యులర్ ఉపాధ్యాయుల బదిలీలు ముగిశాయి. అదే విధంగా డీఎస్సీ-1998, 2008 ద్వారా నియామకం అయిన ఎంటిఎస్ టీచర్లకు కూడా బదిలీలు నిర్వహించడానికి విద్యాశాఖ నిర్ణయించింది. ఎంఈవోల ద్వారా ఖాళీలను సేకరించి అప్రూవల్ కోసం కమిషనర్‌కు పంపించారు. అదే విధంగా ఎంటిఎస్ టీచర్ల సీనియార్టీ జాబితాను కూడా డీఈవో అనంతపురం బ్లాగ్ స్పాట్‌లో అప్‌లోడ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఆదివారం బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో డీఎస్సీ-2008, డీఎస్సీ-1998 ద్వారా ఎంపికై ఎంటిఎస్ టీచర్లు ప్రస్తుతం 594 మంది పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఒక్కో టీచర్‌కు నెలకు జీతం రూ.32,670 చెల్లిస్తుంది. రెగ్యులర్ టీచర్ల బదిలీలు పూర్తి అయిన తర్వాత అన్ని మండలాల ఎంఈవోల ద్వారా ఖాళీలను సేకరించారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 693 ఖాళీలు ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ గుర్తించింది. అదే జాబితా అప్రూవల్ కోసం కమిషనర్‌కు పంపించారు. ఎంటిఎస్ టీచర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించాలని శనివారం నిర్వహించిన వెబెక్స్‌లో విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు డీఈవోను ఆదేశించారు. ఆ విధంగా డీఈవో కౌన్సిలింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.

### నేడు జిల్లా సైన్స్ సెంటర్‌లో కౌన్సిలింగ్ :

నగరంలోని జిల్లా సైన్స్ సెంటర్‌లో ఆదివారం ఉదయం 9 గంటలకు ఎంటిఎస్ టీచర్ల బదిలీల కౌన్సిలింగ్‌ను మాన్యువల్‌గా నిర్వహించనున్నారు. ఇప్పటికే ఎంటిఎస్ టీచర్ల సీనియార్టీ జాబితాను డీఈవోఅనంతపురం బ్లాగ్ స్పాట్‌లో అప్‌లోడ్ చేశారు. జాబితాలోని ఎంటిఎస్ టీచర్లు అందరూ తప్పకుండా కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని డీఈవో ఎం.ప్రసాద్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### కౌన్సిలింగ్ బాయికట్‌కు ఎంటిఎస్ టీచర్ల నిర్ణయం:

ఎంటిఎస్ టీచర్లకు ప్రభుత్వం నెలకు జీతం రూ.32,670లు చెల్లిస్తుంది. ఈ టీచర్లు అందరూ పదవీ విరమణకు దగ్గరల్లో ఉన్నారు. రెగ్యులర్ టీచర్లతో పాటు ఎంటిఎస్ టీచర్లకు బదిలీలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఎంటిఎస్ టీచర్లకు ఆదివారం బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. అయితే బదిలీల కౌన్సిలింగ్‌కు జిల్లా విద్యాశాఖ చూపిస్తున్న ఖాళీలు దూర ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఉన్నాయని, ప్రభుత్వం ఇచ్చే జీతం కూడా తక్కువేనని, అంతే కాకుండా ఎంటిఎస్ టీచర్లు పదవీ విరమణకు దగ్గరల్లో ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కౌన్సిలింగ్‌లో దూర ప్రాంతాలకు బదిలీ చేస్తే ప్రభుత్వం ఇచ్చే అరకొర జీతం రాకపోకలకే సరిపోతుందని, అలాంటప్పుడు తాము ఉద్యోగం చేసినా ఒక్కటే? మానేసినా ఒక్కటే? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందువలన తమ పరిస్థితిని అర్థం చేసుకొని తమకు జిల్లా కేంద్రానికి 50 కిలో మీటర్ల లోపే ఖాళీలు చూపించి బదిలీలు చేయాలని, అలా కాదని దూర ప్రాంతాల్లో ఖాళీలు చూపిస్తే తాము ఆదివారం జరిగే బదిలీల కౌన్సిలింగ్‌ను బాయిట్ చేస్తామని ఎంటిఎస్ టీచర్లు శనివారం సాయంత్రం డీఈవోను కలిసి తెలియజేశారు. అయితే ఈ నేపథ్యంలో ఎంటిఎస్ టీచర్ల బదిలీల కౌన్సిలింగ్ జరుగుతుందా? లేదా? అన్నది ఉత్కంఠ నెలకొంది.

### ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నాం: డీఈవో ఎం.ప్రసాద్ బాబు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 594 మంది ఎంటిఎస్ టీచర్లు పనిచేస్తున్నారు. ఎంటిఎస్ టీచర్లకు కూడా బదిలీలు నిర్వహించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలో 693 ఖాళీలున్నాయి. సీనియార్టీ జాబితాను డీఈవో అనంతపురం బ్లాగ్ స్పాట్‌లో అప్‌లోడ్ చేశాము. ఆదివారం జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్‌లో ఉదయం 9 గంటలకు ఎంటిఎస్ టీచర్లకు బదిలీల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నాం.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



ఆలయ చరిత్రను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె

**లేపాక్షి, జూన్ 21 ప్రభాతవార్త** ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిలు శనివారం సందర్శించారు. వారికి ఆలయఅర్చకులు లక్ష్మీ నరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు ఆలయ అతిథిమర్యాదలతో ఆలయంలోకి స్వాగతంపలికారు. ఈ సందర్భంగా ఆలయంలోని చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్థాంతరంగా ఆగిపోయిన కళ్యాణ మండపం, సీతమ్మ పాదం, వేలాడే స్తంభం, దేవాలయంలోని శిల్పాలు, చిత్రాలు చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీదుర్గా వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం మర్యాదలతో వారిని సత్కరించారు. తదనంతరం వారు నంది విగ్రహాన్ని సందర్శించారు.



ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలను సత్కరించిన దృశ్యం

# యోగాతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుద్దాం

## - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



యోగాను నిర్వహిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, జూన్ 21 ప్రభాతవార్త** యోగాతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుద్దాం అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎన్ పి కుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను వద్ద నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద యోగా దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. యోగాతో మానసిక ఉల్లాసం జ్ఞాపకశక్తి ఆరోగ్యం ఎంతగానో మెరుగుపడుతుందని తెలియజేశారు ప్రతి ఒక్కరూ శ్రద్ధగా దినచర్యగా యోగ చేసినట్లయితే ఆసుపత్రికి పోవాల్సిన అవసరం సగానికి సగం తగ్గుతుందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దేవేంద్ర నాయక్ ఎంపీడీవో పార్థసారథి మండల స్థాయి అధికారులు తెలుగుదేశం పార్టీమండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూసేలా చేశారు

- ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు ప్రసంగం స్ఫూర్తి నింపింది
- విశాఖ యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



విశాఖలో జరిగిన యోగాంధ్రలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 21 ప్రభాతవార్త** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచం మొత్తం విశాఖపట్టణంవైపుచూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ అన్నారు. శనివారం విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు పాల్గొన్న ఈకార్యక్రమంలో తోటి ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాకున్న ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి తెలియచెప్పారన్నారు. యోగా డేను 130 దేశాల్లో జరుపుకోవడం మామూలు విషయం కాదన్నారు. యోగాతో గిన్నీస్‌బుక్‌ఆఫ్ రికార్డ్ సాధించడం ఆనందంగా వుందన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో వుందన్నారు. ప్రధాని మోడీ ఆయన్ని ప్రశంసించడం మంత్రి లోకేష్ పనితీరుకు నిదర్శనమన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ప్రజలు ప్రతి రోజు యోగా చేసే విధంగా అవగాహన కల్పించడంతో పాటు ఇందుకోసం కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# 33 కెవి నూతన విద్యుత్ లైన్‌కు అభ్యంతరాలు



నూతన విద్యుత్ లైన్‌కు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న డి-2 సెక్షన్ సిబ్బంది

**గుంతకల్లు, జూన్ 21 ప్రభాతవార్త** పట్టణ శివారులోని ఆలూరు రోడ్డులో వున్న 33 కెవి/11 కెవి సబ్‌స్టేషన్ డి-2 సెక్షన్ పక్కనే మరో నూతన 33 కెవి నూతన విద్యుత్ లైన్‌కు ఆ సెక్షన్ పరిధిలోని ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ లైన్ కింద 7/11 కెవి ఫీడర్స్ వుండడంతో ఏవైనా మరమ్మతులు చేసే సమయంలో ఎల్‌సి తీసుకున్నా విద్యుత్ సరఫరా అయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 11 కెవి మోస ఫీడర్స్, పట్టణ ఫీడర్స్ కింద ప్రమాదాలు జరిగిన ఘటనలు వున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా లైన్‌ను మరో ప్రాంతం నుండి లాగాలని ఏడిఇ నాగేంద్రకు విజ్ఞప్తి చేశారు. అయితే సిబ్బంది విజ్ఞప్తిని పట్టించుకోకుండా లైన్‌ను లాగడం గమనార్హం.

# ఎస్ఆర్ఐటి విద్యార్థుల ఉద్యోగాల జాతర

## - 2025 బ్యాచ్‌కు భారీ స్థాయిలో ప్లేస్‌మెంట్ విజయాలు



క్యాంపస్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

**శింగనమల, జూన్ 21 ప్రభాతవార్త** శ్రీనివాసరామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనంతపురం కళాశాల-2025 గ్రాడ్యుయేషన్ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు దేశీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందుతూ ఉజ్వల భవిష్యత్తును సాధిస్తున్నారు. ఇటీవల జరిగిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో సిటిఎస్ సంస్థకు 2025 బ్యాచ్‌కు చెందిన 98 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరు జిఇఎన్‌సి, జిఇఎన్‌సిప్రో, జిఇఎన్‌సిప్రో నెక్స్ట్ క్యాటగిరిలో ఎంపికయ్యారు. వేతన ప్యాకేజీలు 4 లక్షల నుంచి 6.75 లక్షల వరకు ఉన్నట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు. వీరు జూన్ 26లోపు జాయిన్ అవ్వాలని వారు సూచించారు. ఇప్పటి వరకు 400 పైగా ఆఫర్లు వచ్చినట్లు కళాశాల ప్లేస్‌మెంట్ విభాగం వెల్లడించింది. టిసిఎస్-157, కాగ్నిజెంట్ టెక్నాలజీ 98, ఇన్ఫోసిస్ 21 మంది, హెచ్‌సిఎల్ టెక్-16, క్యాడిసిస్ లుమెన్ ప్లేటో, ఫోక్స్‌కాన్, ఇర్మాన్ వంటి సంస్థలకు కూడా ఎంపికలు జరిగాయి. అత్యధిక వేతన ప్యాకేజీ 9.08 లక్షలు సగటు వేతన ప్యాకేజీ 4.50 లక్షలుఈ సందర్భంగా ఎస్ఆర్ఐటి కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల శ్రమకు, అద్యాపకుల మార్గ దర్శకానికి, పరిశ్రమలతో మా సంయుక్త అభివృద్ధి మంత్రానికి ఇది ఫలితం. ఎస్ఆర్ఐటి అంటే కేవలం విద్యకాదు, నైపుణ్యాలు, విలువలు, వృత్తిపరంగా ఎదగాలన్న వేదిక అన్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ప్లేస్‌మెంట్ విజేతల అభినందన కోసం క్యాంపస్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి, డైరెక్టర్ డా.ఎం.రంజిత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.జి.బాలకృష్ణలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు